షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 26 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## వాళ్ల పేర్లు పెడితే రేషన్ కార్డులు ఇవ్వం

- బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు
- కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫొటో ఎందుకు పెట్టడం లేదు
- ఇకపై కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రితో పాటు ప్రధానమంత్రి ఫొటో కూడా పెట్టాల్సిందే
- దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంవోయూలు జరిగాయంటూ జరుగుతున్న కాంగ్రెస్ చేస్తున్న ప్రచారమంతా హాంబక్

హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. కరీంనగర్‌లో శనివారం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుల ఫొటోలు పెడితే రేషన్ కార్డులు కూడా ఇవ్వబోమని - మిగతా3లో


# ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదు

- పథకాలు అమలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు..
- నేడు ఇందిరమ్మ ఇళ్లు.. రేషన్ కార్డుల పంపిణీ:
- అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవు
- పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు జరగడానికి వీలేదు
- ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా నాలుగు అమలు జరిగేలా చూడాలి
- సంక్షేమ పథకాల అమలు పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్

పథకాల అమలులో నిజమైన లబ్దిదారులకు ఏ ఒక్కరికీ అన్యాయం జరగ కూడదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని కాసింత ఘాటుగా హెచ్చరించారు. నాలుగు పథకాలను ప్రభుత్వం త్వరలో ప్రారంభించనుంది. ఈ క్రమంలో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు సీఎం.ఆదివారం నుంచి నాలుగు పథకాలను అమలు చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు సీఎం రేవంత్ రెడ్డి. సీఎస్ శాంతికుమారి సహా ఇతర విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. తొలుత గ్రామ, వార్డుల సభల గురించి ఆరా తీశారు. వారి నుంచి సమాచారం తీసుకున్నారు. పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు జరగడానికి వీలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా నాలుగు అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మినహా అన్ని మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయాలన్నారు. ఒక్కో పథకానికి ఒకొక్కరు చొప్పున నలుగురు అధికారులను నియమించనున్నారు.పథకాలు అమలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక సూచనలు.. ఆపై హెచ్చరిక కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు ప్రజలకు ఇవ్వనుంది. లబ్దిదారులకు కచ్చితంగా న్యాయం జరిగాలని,- మిగతా3లో



## 'యమునా నదిలో మునిగితేలు'

- కేజ్రీవాల్‌పై మండిపడ్డ అమిత్ షా
- హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారు
- కేజ్రీవాల్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతాడని అమిత్ షా విమర్శించారు. ఢిల్లీని క్లీన్ చేస్తానని చెప్పి చేయలేదు
- యమునా నదిని శుభ్రం చేయిస్తానని చేయించలేదు

### సంఘర్షణ మన రైతులకు కొత్త కాదు..

## మోసం కాంగ్రెస్ పార్టీకి కొత్తకాదు

- కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన రైతులు బలవన్మరణాలకు పాల్పడుతూనే ఉన్నారు.
- అన్నదాతలారా ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదు
- నాగలి ఎప్పుడూ ఒంటరి కాదు.. నాగలి ఈ దేశపు భవిష్యత్తు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన రైతులు బలవన్మరణాలకు పాల్పడుతూనే ఉన్నారు. ఇవాళ ఉదయం ఆదిలాబాద్ జిల్లాలో మరో రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ స్పందించారు. సంఘర్షణ మన రైతులకు కొత్త కాదు.. మోసం ఈ కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ - మిగతా3లో



## ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన మెట్ పల్లి సిఐ ఎ. నిరంజన్ రెడ్డి

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 25 జగిత్యాల జిల్లా మెట్ పల్లి సిఐ గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఏ నిరంజన్ రెడ్డి అత్యుత్తమ విధులు నిర్వహించినందుకు గాను ఇండియన్ పోలీస్ మెడల్ అందుకొనున్నారు నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమంలో ఈ మెడల్ ను అందుకోనున్నారు

1989 సంవత్సరంలో కానిస్టేబుల్ గా ఎంపిక.

1990 లో మొదట కానిస్టేబుల్ గా జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్.

కానిస్టేబుల్ ఉద్యోగం చేయుచుండగా పలు తీవ్రవాద వ్యతిరేక పోరాటంలో పలు ఎదురు కాల్పులలో పాల్గొన్నారు కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తున్న సమయంలో పలు సార్లు నక్సలైట్ల బెదిరింపులు వచ్చాయి 1992 సంవత్సరంలో స్వంత గ్రామంలో నక్సలైట్లు రెండు దళాలు కాల్పులు జరుపగా సిఐ నిరంజన్ రెడ్డి తో పాటు శంకర్ అనే కానిస్టేబుల్ కూడా తూటాలు తగిలి గాయాల పాలయ్యారు 1992 అక్టోబరు లో హెడ్ కానిస్టేబుల్ గా అగ్జిలరీ ప్రమోషన్ ప్రభుత్వం ఇచ్చింది 1993 హెడ్ కానిస్టేబుల్ గా సిరిసిల్లాలో పోస్టింగ్ అక్కడ కూడా నక్సలైట్లకు వ్యతిరేకంగా పనిచేయగా అందుకు గాను - 1994 సంవత్సరంలో ముఖ్యమంత్రి సేవా పథకంతో ప్రభుత్వం సత్కరించింది

2000 సంవత్సరంలో ఎఎస్సై గా పదోన్నతి పొంది

2012 లో సీనియారిటీ ప్రకారంగా ఎస్సై గా పదోన్నతి పొంది 2013 లో గొల్లపల్లి ఎస్సై గా భాధ్యతల స్వీకరించారు 2013 నుండి 2015 వరకు గొల్లపల్లి లో ప్రతి సంవత్సరం నవంబర్ 14 న బాలల దినోత్సవం సందర్భంగా 5000 ల మంది విద్యార్థులతో కార్యక్రమం నిర్వహించారు 2014 ఆత్మకూర్ గ్రామంలో సుమారు 12000 వేల మందితో మెడికల్ క్యాంపు నిర్వహించారు గొల్లపల్లి పోలీసు స్టేషన్ నూతన భవనం ఏర్పాటు చేసి డిజిపి గారితో ప్రారంభించారు 2016 లో కథలా పూర్ ఎస్సై గా బాధ్యతలు స్వీకరించి

కథలా పూర్ మండలం లో నకిలి డాక్టర్లను పట్టుకొని పేదలకు



న్యాయం చేశారు ముంబాయిలో జీవిత ఖైదీ పడి జైలు నుండి తప్పించుకొని తిరుగుతున్న తాండ్రియాల నివాసుడైన శ్రీహరిని పట్టుకొని మహారాష్ట్ర పోలీసులకు అప్పగించారు మహా రాష్ట్ర డిజిపి రివార్డు పంపించారు 2017 నుండి 2018 డిసెంబర్ వరకు ఎన్ ఐబి ఎస్ బి జగిత్యాల లో పని చేశారు 2023 లో ప్రభుత్వం మళ్ళి సిఐ గా అగ్జిల్లరి ప్రమోషన్ ఇన్ విజిలెన్స్ లో పోస్టింగ్ లో ఉండగా సిఐ గా మెట్ పల్లి కి బదిలీ పై వచ్చారు 2025 జనవరి 26 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఐపిఎం మెడల్ ప్రకటించింది.

ఇప్పటి వరకు సిఐ నిరంజన్ రెడ్డి అందుకున్న అవార్డులు రివార్డులు

1- ముఖ్యమంత్రి సేవ పథకం

నగదు - రివార్డులు - 54

జిఎస్ఈ లు - 49

ప్రశంసా పత్రాలు - 32

అందుకున్నారు



### రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి

- భారత్, ఇండోనేషియాలు అంగీకారం
- మూడు రోజుల పర్యటనపై భారత్‌కు వచ్చిన సుబియాంతో ఆదివారం ఢిల్లీ కర్తవ్య పథ్‌లో గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు.

## ఆయన బతికే ఉన్నారు

- మావోయిస్టుల సంచలన లేఖ
- ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదు
- సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల
- పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారు



వరంగల్

పూజార్ కంకేర్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడవుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతిచెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. - మిగతా3లో

# భారత్‌కు ముంబై మాస్టర్ మైండ్



**న్యూఢిల్లీ :** ముంబై మహానగరంలో పాకిస్థాన్ ఉగ్రవాదుల మారణహోమం తలుచుకుంటే ఇప్పటికీ భయంతో వణుకు పుడుతుంది. 2008 నవంబర్ 26న జరిగిన ముంబై దాడి యావత్ భారతదేశాన్నిగ్భ్రాంతికి గురి చేసింది. దాడి భయంతో ఎక్కడికక్కడ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. 166 మందిని బలిగొన్న భయానక దృశ్యాన్ని నేటికీ ఆ దాడిలో బాధిత కుటుంబాలు మరిచిపోలేకపోతున్నాయి. నాటి ఈ ఘటనలో దోషిగా తేలిన పాకిస్థాన్ సంతతికి చెందిన ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది. ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక నిందితుడిని భారతదేశానికి అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. తనను భారత్ కు అప్పగించకుండా అడ్డుకోవాలంటూ నిందితుడు తహవూర్ రాణా దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో రాణా దోషిగా తేలిన నేపథ్యంలో నేరస్థుల అప్పగింత నుంచి మినహాయింపు పొందలేడని స్పష్టం చేసింది. తహవూర్ రాణాను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది. అయితే, రాణా కోర్టును ఆశ్రయించడంతో అప్పగింత వ్యవహారం వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే పలు కోర్టుల్లో వేసిన పిటిషన్లు కొట్టివేయడంతో చివరి ప్రయత్నంగా రాణా అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తాజాగా సుప్రీంకోర్టు కూడా తిరస్కరించడంతో రాణాను భారత్‌కు అప్పగించడం ఖాయమని అమెరికా న్యాయ నిపుణులు చెబుతున్నారు. 26/11 ముంబై దాడితో సంబంధమున్న తహవూర్ రానాను త్వరలో భారత్‌కు తీసుకురావచ్చని తెలుస్తోంది. భారత్ ? అమెరికా అప్పగింత ఒప్పందం ప్రకారం, అతనిని భారతదేశానికి పంపడానికి 2024 ఆగస్టులో అనుమతి లభించింది. తనను భారత్‌కు అప్పగించవద్దంటూ పలుమార్లు రానా అమెరికా కోర్టులను ఆశ్రయించాడు. చివరికి జనవరి 1న భారత్‌కు అప్పగిస్తూ అమెరికా సుప్రీంకోర్టు గట్టిగా ఆమోదించింది. ప్రస్తుతం లాస్ ఏంజెల్స్ జైలులో ఉన్నాడుపాకిస్థాన్ సంతతికి చెందిన తహవూర్ రానా ఐఎస్ఐ, లష్కరే తోయిబాలో సభ్యుడు. ముంబై దాడి ఘటనలో రానా కీలక పాత్ర పోషించాడని నిఘా వర్గాలు తేల్చాయి. లష్కరే తోయిబాలో చేరడానికి ముందు, తహవ్వూర్ పాకిస్తానీ సైన్యానికి వైద్యుడిగా కొనసాగాడు. అనేక యుద్ధాలలో పాకిస్తాన్ సైన్యానికి చెందిన సైనికులకు చికిత్స చేశాడు.జనవరి 12, 1960లో జన్మించిన తహవూర్, పాకిస్తాన్‌లోని హస్నబ్దల్ జిల్లాలోని క్యాడెట్ కళాశాల నుండి వైద్య విద్యను అభ్యసించాడు. పాకిస్తాన్ ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత, అతను కెనడా పౌరసత్వం తీసుకుని అక్కడికి వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ వ్యాపారం ప్రారంభించాడు. 2011లో డెన్మార్క్ వార్తాపత్రిక కార్యాలయంపై దాడిలో లష్కరే తోయిబాకు మద్దతిచ్చినందుకు తహవూర్‌కు అమెరికన్ కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో 2013 జనవరి 17న, అక్కడి కోర్టు అతనికి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అయితే ఇప్పటి వరకు 26/11 ముంబై దాడుల ఆరోపణలపై తహవూర్‌ను దోషిగా నిర్ధారించలేదు.తహవూర్, హెడ్లీ మొదట క్యాడెట్ కాలేజీ, హసన్ అబ్దుల్ మిలిటరీ కాలేజీలో కలుసుకున్నారు. ఆ తర్వాత ఇద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్ అయ్యారు. డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ కాలేజీలో ఉన్నప్పుడు అసలు పేరు దావూద్ గిలానీ. రానా పాకిస్తాన్ మెడికల్ కాలేజీలో కెప్టెన్ జనరల్ డ్యూటీలో చేరాడు. అతను గట్టి పాకిస్తానీ. భారత వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తి. రానా 1997లో పాకిస్థాన్ నుంచి కెనడాకు వెళ్లి అక్కడ 2011లో కెనడా పౌరసత్వం తీసుకున్నాడు. రానా ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ పేరుతో ఒక కంపెనీని స్థాపించాడు. చికాగో, టొరంటో, న్యూయార్క్‌లలో దాని కార్యాలయాలను కూడా స్థాపించాడు. రానా ఒట్టావాలో తన తండ్రి, సోదరుడుతో కలిసి ఇంటిని కూడా నిర్మించుకున్నాడు. తహవూర్ తమ్ముడు అబ్బాస్ రానా కెనడాలోని "ది హిల్ టైమ్స్" వార్తాపత్రికలో పనిచేశాడు. పాకిస్తాన్ ఆర్మీలో మేజర్‌గా ఉన్న మేజర్ ఇక్బాల్‌తో టచ్‌లో ఉంటూ కెనడా, అమెరికా, భారతదేశం గురించి అంతర్గత సమాచారాన్ని రానా పంచుకునేవాడు.ముంబై దాడులకు రానా ప్రధాన కుట్రదారుగా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. 26/11 దాడిని హెడ్లీ నుండి పూర్తి చేయడంలో, అది మేజర్ ఇక్బాల్‌ను చేరేలా చేయడంలో తహవూర్ రానా ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆ తర్వాతే దాడికి సంబంధించిన బ్లూప్రింట్ సిద్ధమైంది. హెడ్లీని ముంబైకి పంపించి, ఎక్కడ దాడి నిర్వహిం చాలనే బాధ్యతను రానాకు అప్పగించినట్లు సమాచారం. అంతే కాదు, హెడ్లీని ఎవరూ అనుమానించకుండా ఉండేందుకు, రానా ముంబైలో తన ట్రావెల్ ఏజెన్సీ బ్రాంచ్‌ను ప్రారంభించాడు. 2013లో రానా తన స్నేహితుడు హెడ్లీతో కలిసి ముంబయి దాడికి పాల్పడ్డాడని, డెన్మార్క్‌లో దాడికి ప్లాన్ చేసినందుకు దోషిగా తేలింది.రానా అభ్యర్థన మేరకు హెడ్లీ శివసేన భవన్, మాతోశ్రీ, కొలాబా, నారిమన్ పాయింట్, సిద్ధివినాయక్ టెంపుల్ వంటి ప్రదేశాల్లో రెక్కీ నిర్వహించాడు. ఈ సమయంలోనే కలవాను కట్టిపడేసే ఆలోచన కూడా హెడ్లీ ఇచ్చాడు. దాడికి ముందు ఉగ్రవాదులు కాలవ ధరించి వచ్చినట్లు సమాచారం. విచారణ ప్రకారం, తాహవూర్ సలహా మేరకు హెడ్లీ పెడ్దార్ రోడ్‌లోని ప్రసిద్ధ జిమ్‌లో చేరాడు. అందులో మహేష్ భట్ కుమారుడు ట్రైనర్‌గా ఉన్నాడు. హెడ్లీ తన స్నేహితుడిని కూడా చేసుకున్నాడు. తద్వారా పెద్ద మనషి ముసుగులో అతను ముంబైలో ఎక్కడికైనా వెళ్లేలా ప్లాన్ చేసుకసున్నాడు. 26/11 దాడుల కేసులో మహేష్ భట్ కుమారుడి వాంగ్మూలం కూడా తీసుకోవడం జరిగింది.

# ఆప్ ప్రచార పోస్టర్.. అవీనితిపరుల జాబితాలో రాహుల్

**న్యూఢిల్లీ:** జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమి భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, ఆప్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా తలపడుతున్నారు. ఉభయ పార్టీలు ఒకరిపై మరొకరు విమర్శలు గుప్పించుకుంటున్నాయి. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 'ఆమ్ ఆద్మీ పార్టీ' కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. అవినీతిపరుల జాబితాతో విడుదల చేసిన ఈ కొత్త పోస్టర్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ ఫోటోను కూడా చేర్చింది. ఆప్, బీజేపీ వినూత్న శైలిలో ఇంతవరకూ పోటాపోటీగా పోస్టర్లు విడుదల చేయగా, అవీనితిపరుల జాబితా అంటూ రాహుల్‌ను కూడా అందులో చేర్చడం ఇదే మొదటిసారి. నిజాయితీలేని వ్యక్తులందరినీ నిజాయితీపరుడైన కేజ్రీవాల్ మించిపోయారు (కేజ్రీవాల్ హానిస్టీ విల్ టేక్ ఆన్ ది కరప్ట్) అనే శీర్షికతో ఆప్ వేసిన ఈ పోస్టర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, బీజేపీ నేతలు రమేష్ బిధూడి, ఢిల్లీ విభాగం అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ తదితరులు ఉన్నారు. జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమి భాగస్వాములుగా కాంగ్రెస్, ఆప్ ఉన్నప్పటికీ మొదట్లోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తామంటూ ఆప్ ప్రకటించడంపై కాంగ్రెస్ గుర్రుమంటోంది. దీనికి తోడు ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ బాహాటంగానే కేజ్రీవాల్‌కు మద్దతు ప్రకటించాయి. శరద్ పవార్ ఎన్‌సీ సైతం ఆప్ వైపు మొగ్గుచూపుతోంది. ఈ క్రమంలో ఆప్‌ను టార్గెట్ చేస్తూ రాహుల్ గాంధీ, అజయ్




మాకెన్ ప్రచార పర్వం సాగిస్తున్నారు. మోదీ తరహాలోనే కేజ్రీవాల్ తప్పుడు హామీలు గుప్పిస్తున్నారని, కాలుష్య నివారణ, ద్రవ్యోల్బణం అరికట్టడంలో కేజ్రీవాల్ దారుణంగా విఫమమయ్యారని రాహుల్ ఆరోపించారు. ఆరోగ్య శాఖలో భారీ కుంభకోణం జరిగిందంటూ కాగ్ నివేదిక ఇవ్వడంతో ఆ నివేదికను అసెంబ్లీకి సమర్పించకుండా కేజ్రీవాల్ జాప్యం చేశారని అజయ్ మాకెన్ మండిపడ్డారు.

### పరువునష్టం కేసు వేస్తామన్న సందీప్ దీక్షిత్

ఆప్ పోస్టర్‌పై న్యూఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ సీరియస్ అయ్యారు. సాక్ష్యాలు లేకుండా స్టేట్‌మెంట్లు ఇవ్వడం కేజ్రీవాల్‌కు ఒక అలవాటుగా మారిందని, దీనిపై ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు చేస్తుందని అన్నారు. కేజ్రీవాల్‌పై క్రిమినల్ పరువునష్టం కేసు వేస్తానని చెప్పారు.

# సనాతన ధర్మం వటవృక్షం.. పొదలతో పోల్చకూడదు: యోగి

ప్రయాగ్‌రాజ్: సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదల తో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. 'సనాతన్' అనేది ఒక పెద్ద వటవృక్షమని, చిన్నచిన్న పొదలతో దానితో పోల్చరాదని సూచించారు. మహాకుంభమేళాలో అతిపెద్ద సంత్ సమ్మేళన్ నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని యోగి ఆదిత్యనాథ్ అభినందించారు. "మహాకుంభ్ నగర్‌లో భారతదేశ సనాతన సంప్రదాయాన్ని యావత్ ప్రపంచం వీక్షించింది. ఇంతపెద్ద ఈవెంట్‌ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వీహెచ్‌కి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అయోధ్యలో రాముల వారి ప్రతిష్ట కోసం 500 ఏళ్ల వేచిచూశాం. ఎట్టకేలకు అయోధ్యకు రాముడు



తిరిగివచ్చిన విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాలి" అని అన్నారు. విశ్వసనీయత, అధునికత మేళవించిన మహాకుంభ్‌ను ఇప్పుడు మనమంతా చూస్తున్నామని ఆదిత్యనాథ్ అన్నారు. " సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ గత ఏడాది 500 ఏళ్ల నిరీక్షణకు తెరపడి, అయోధ్యలో భవ్యరామాలయ నిర్మాణం జరగడం చూశారు. యావత్ ప్రపంచం వీక్షించింది. 2016లో 2 లక్షల 36 వేల మంది భక్తులు అయోధ్యను సందర్శించే 2024లో ఆ సంఖ్య 10 నుంచి 12 కోట్లకు చేరుకుంది" అని తెలిపారు.

### మహాకుంభ్‌కు 45 కోట్ల మంది..

గత పది రోజుల్లో 10 కోట్ల మంది భక్తులు మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించారని, రాబోయే 35 రోజుల్లో ఈ సంఖ్య 45 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఐక్యతా సందేశాన్ని చాటుతోందని, ప్రపంచంలోని నలుమూలల ప్రజలను మహాకుంభ్‌కు ఆహ్వానించామని చెప్పారు. ఇక్కడ అన్నపానాదులు, బసకు ఎలాంటి కొరతా లేదని చెప్పారు. సామరస్యం, కరుణ, అందరూ ఒక్కటేనన్న సందేశాన్ని మహాకుంభ్ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పనున్నట్టు యోగి తెలిపారు.

## రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి



**న్యూఢిల్లీ :** భారత్, ఇండోనేషియా మొత్తంగా ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపు ఇవ్వడానికి శనివారం అంగీకరించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి చేయడానికి రెండు దేశాలు అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోడీ ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతోకు ఆతిథ్యం ఇచ్చారు. ఉభయులూ విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. మూడు రోజుల పర్యటనపై భారత్‌కు వచ్చిన సుబియాంతో ఆదివారం ఢిల్లీ కర్తవ్య పథ్‌లో గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సుబియాంతోతోచర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రధాని మోడీ ఇండోనేషియాను పది దేశాల ఆసియన్ కూటమిలోను, ఇండో పసిఫిక్ ప్రాంతం లోను భారత్‌కు 'ముఖ్యమైన భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ప్రాంతంలో నిబంధనల ఆధారిత వ్యవస్థకు రెండు దేశాలు నిబద్ధమై ఉన్నాయని ఆయన చెప్పారు.'నౌకాయాన స్వేచ్ఛ అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా ఉండేలా చూడాలని మేము అంగీకరిస్తున్నాం' అని మోడీ తెలిపారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా తన సైనిక దళ బలాన్ని పెంచుకుంటుండడం పట్ల ప్రపంచ వ్యాప్తంగా అంతకంతకు ఆందోళన వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్య చేశారు. 'మా ద్వైపాక్షిక సంబంధాల పరంగా వివిధ అంశాలపై మేము విస్తృతంగా చర్చలు జరిపాం' అని ప్రధాని తెలియజేశారు. రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాలపై సంయుక్తంగా కృషి చేయడానికి భారత్, ఇండోనేషియా అంగీకరించినట్లు ఆయన తెలిపారు. సాగరప్రాంత భద్రత రంగంలో శనివారం భారత్, ఇండేనేషియా సంతకం చేసిన ఒప్పందం నేర నివారణ, సోదా, రక్షణ, సామర్థ నిర్మాణం అంశాల్లో సహకారాన్ని మరింత పటిష్ఠం చేస్తుందని మోడీ చెప్పారు. మొత్తంగా ఆర్థిక సంబంధాల పెంపుదలకు వాణిజ్య రంగం, మార్కెట్ సౌకర్యం విస్తరించవలసిన ఆవశ్యకత గురిచి రెండు పక్షాలు చర్చించినట్లు ఆయన తెలిపారు.'ఫిన్‌టెక్, కృత్రిమ మేధ, ఇంటర్నెట్, డిజిటల్ సార్వత్రిక మౌలికవసతులు వంటి రంగాల్లో సహకారాన్ని పటిష్ఠం చేయాలని మేము నిర్ణయించాం' అని ప్రధాని తెలియజేశారు. సాగర ప్రాంత భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, తీవ్రవాదం నుంచి విముక్తి అంశాల్లో సహకారానికి ఉభయ పక్షాలు ప్రాముఖ్యం ఇచ్చాయని మోడీ చెప్పారు. బ్రిక్స్‌లో ఇండోనేషియా సభ్యత్వాన్ని కూడా ఈ చర్చల్లో భారత ప్రతినిధి బృందం స్వాగతించింది. ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతో మీడియాతో మాట్లాడుతూ, తమ చర్చలు 'ఎటువంటి అరమరికలూ లేకుండా' సాగాయని వెల్లడించారు. ఉమ్మడి ప్రయోజనకర కీలక రంగాలు పెక్కింటిలో సహకారం విస్తరణకు ఉభయ పక్షాలు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. 'భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యం పెంపు అవసరమని మా అధికారులకు ఆదేశాలు ఇచ్చాను' అని సుబియాంతో తెలియజేశారు.

### 'యమునా నదిలో మునిగితేలు'



ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యూఢిల్లీలో జరిగిన ఓ సభలో అమిత్ షా మాట్లాడారు. కేజ్రీవాల్ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని షా విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే యమునా నదిని ఏడేళ్లలో శుభ్రం చేస్తామని, యమునా నదిని లండన్‌లోని థేమ్స్ నదిలా మారుస్తానని, ఢిల్లీ ప్రజల ముందే తాను యమునా నదిలో మునకవేస్తానని గతంలో కేజ్రీవాల్ ఇచ్చిన హామీలను అమిత్ షా గుర్తుచేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా ఆ హామీ నెరవేరలేదని విమర్శించారు. కేజ్రీవాల్ యమునా నదిలో ఎప్పుడు మునక వేస్తాడా అని ఢిల్లీ ప్రజలు ఎదురుచూస్తున్నారని, ఆయన కచ్చితంగా యమునలో ప్రపంచ ప్రఖ్యాతమైన మునక వేయాలని షా డిమాండ్ చేశారు. ఒకవేళ యమునా నదిలో మునక వేయలేకపోతే మహా కుంభమేళాకు వెళ్లి త్రివేణి సంగమంలో మునక వేయాలని, చేసిన పాపాలను కడిగేసుకోవాలని అమిత్ షా సూచించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం కూడా విపరీతంగా పెరిగిపోయిందని, కాలుష్యాన్ని అరికట్టడంతో కేజ్రీవాల్ సర్కారు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం రెండు వారాల ముందు నగరంలోని ప్రధాన సమస్యలైన నీటి కాలుష్యం, వాయు కాలుష్యం గురించి అమిత్ షా మాట్లాడటం చర్చనీయాంశమైంది. కాగా, కేజ్రీవాల్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతాడని అమిత్ షా విమర్శించారు. ఢిల్లీని క్లీన్ చేస్తానని చెప్పి చేయలేదని, యమునా నదిని శుభ్రం చేయిస్తానని చేయించలేదని ఆరోపించారు. అంతేగాక తనకు ముఖ్యమంత్రిగా తనకు ప్రభుత్వ బంగ్లా అక్కర్లేదని చెప్పాడని, కానీ ఆ హామీని కూడా విస్మరించి రూ.51 కోట్లతో 50 వేల చదరపు అడుగుల శీష్ మహల్ కట్టుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవితంలో కేజ్రీవాల్ అంత స్పష్టంగా అబద్ధాలు మాట్లాడే నాయకుడిని ఇంతవరకు చూడలేదని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి, అర్వింద్ కేజ్రీవాల్‌కు బుద్ధి చెప్పాలని, బీజేపీని గెలిపించాలని అమిత్ షా ఓటర్లను కోరారు. బీజేపీని గెలిపిస్తే కేవలం మూడేళ్లలో యమునా నదిని శుభ్రం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### మహిళలకు ఉచితాలు..

### రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు కుదేలు

**ఎస్బీఐ తాజా నివేదిక**



ఎన్నికల్లో ఓట్ల కోసం రాజకీయ పార్టీలు ఉచితాల పేరుతో వివిధ హామీలు గుప్పిస్తుండటాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తప్పుపట్టింది. ఇలా ఉచిత పథకాలు ప్రకటిస్తూ పోతే రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు తీవ్ర నష్టాలను చవిచూస్తాయని పేర్కొంది. ఇప్పటికే దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లో వివిధ పేర్లతో ఈ తరహా ఉచిత పథకాలు అమలులో ఉన్నాయని, ఇలాంటి ఉచిత పథకాలతో రాష్ట్రాలు ఆర్థికంగా కుదేలవుతాయని ఎస్బీఐ అభిప్రాయపడింది. మహిళా సంక్షేమం పేరుతో వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాల సునామీ ఆయా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను దెబ్బతీస్తుందని ఎస్‌బీఐ హెచ్చరించింది. ఓట్ల కోసం, ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందే ఉద్దేశంతోనే ఈ తరహా పథకాలను కొన్ని పార్టీలు ప్రకటిస్తున్నాయని తన నివేదికలో పేర్కొంది. ఈ తరహా ఉచిత పథకాల వ్యయం దేశంలోని 8 రాష్ట్రాల్లో దాదాపు రూ.1.5 లక్షల కోట్లను దాటిందని తెలిపింది. ఆయా రాష్ట్రాలు ఆర్జిస్తున్న వార్షిక ఆదాయంలో ఈ పథకాల వ్యయం 3 నుంచి 11 శాతానికి సమానంగా ఉందని పేర్కొంది. ఒడిశా లాంటి రాష్ట్రాలు ఈ తరహా పథకాల వ్యయాలను పూడ్చుకునేందుకు పన్నేతర ఆదాయాలను పెంచుకొని, అప్పులను తగ్గించుకున్నాయని ఎస్బీఐ తెలిపింది. ఈవిధంగా ప్రణాళిక రచించుకోని కొన్ని రాష్ట్రాలు ఆర్థిక సవాళ్లను అధిగమిస్తున్నాయని పేర్కొంది. మహిళల సంక్షేమానికి ఉద్దేశించిన నగదు బదిలీ పథకాలకు నిధులను కేటాయించగల సామర్థ్యం దేశంలోని కొన్ని రాష్ట్రాలకు ఉందని, అందుకు ఒడిశాను ఉదాహరణగా తీసుకోవచ్చని వెల్లడించింది. ఒడిశాకు పన్నేతర ఆదాయాలు గణనీయంగా వస్తున్నాయని, దాంతో ఆ రాష్ట్రం కొత్తగా

# సూసైడ్ స్టార్ కౌశిక్ రెడ్డి ని ప్రజలే తరిమి కొడుతున్నారు - వొడితల ప్రణవ్





**కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 25:** జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మీరంతా చూశారు ప్రజలకు మంచి చేస్తా అంటే కౌశిక్ రెడ్డికి ఆగం అవుతున్నాడు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే వా లేక వీధి రౌడీవా? గత పదేళ్లలో ఏ ఒక్కరోజైనా గ్రామ సభ పెట్టరా? పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చారా?ఎమ్మెల్సీ గా,విప్ గా ఉన్న సమయంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇచ్చావా? రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి వాటి అమలుకు కృషి చేయాలని కోరుతున్న గత నాలుగు రోజుల నుండి గ్రామాల్లో గ్రామ సభలు సజావుగా జరిగాయి. ప్రతి పక్ష పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేశారు. నాలుగు పథకాలకు సంబంధించి సర్వే పూర్తిగా జరిగింది. ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,రేషన్ కార్డులు సమగ్ర సర్వే లో జరిగిన వాటిని ఆధారంగా పేర్లు వచ్చాయి. లిస్టులో వారి పేరు లేకపోతే రాబోయే రోజుల్లో కూడా దరఖాస్తులు ఇవ్వొచ్చు. ఇది నిరంతర ప్రక్రియ ప్రజలెవరూ అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా గా ప్రభుత్వం, ఇంచార్జి గా నేను కృషి చేస్తా ప్రతి గడప గడపకు పథకాలను చేరవేస్తుంది. తక్కువగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలే నిన్ను ఉరికిచ్చింద్రు.కాంగ్రెస్ కార్యకర్తల బలం ఏంటో నీకు తెలుసు దరఖాస్తు పెట్టుకున్న అర్హులైన ప్రతి లబ్ధిదారులకు పథకాలు అందేలా కృషి చేస్తాం రేపటి నుండి నాలుగు పథకాలు ప్రారంభం అవుతాయి అని అన్నారు

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**నామినేటెడ్ పదవులలో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వండి**
**సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలి**
**బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 25:** బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర కుల గణన చేపట్టిందని, దాని ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచాలని కోరారు. రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుంటారని ఆశిస్తున్నామన్నారు.
నామినేటెడ్ పదవుల విషయంలో ఉమ్మడి జిల్లా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఇప్పటి వరకు రాష్ట్ర స్థాయి పదవులు దాదాపు 10 మందికి ఇవ్వగా అందులో ఒక్క పదవి కూడా బీసీలకు ఇవ్వలేదని ఈ విషయంపై ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు.త్వరలో భర్తీ చేయనున్న ప్రభుత్వ పదవుల్లో నైనా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు. సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు అధ్యక్షులకు మాత్రం కల్పించలేదని,దీంతో రాష్ట్రమంతటా ఒకే సామాజిక వర్గం వారు ఆధిపత్యం చెలాయిస్తూ ఎస్సీ,ఎస్టి, బీసీలను రాజకీయంగా అణచి వేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో నైనా సింగిల్ విండో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బీసీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో పాటు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. బీసీలను ఐక్యం చేసేందుకు త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా బీసీల చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్,జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనా పూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్ద మందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్,నాయకులు రాఘవేందర్ గౌడ్,దేవర శివ,రామన్ గౌడ్,వసంత చారి,గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మరిపెడ మున్సిపాలిటీ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



**షణ్ముఖ వెలుగు దోర్నకల్ ప్రతినిధి, జనవరి 25:** అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నికలో భాగంగా మరిపెడ మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్ష పదవి కోసం బాషిపంగు రంజిత్ కుమార్,బాషిపంగు సాయి కుమార్ లు పోటీలో నిలిచారు, అంబేద్కర్ యువజన సంఘం కోర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలలో రంజిత్ కుమార్ విజయం సాధించాడు, ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే బాధ్యత యువకులది మన మాదిగ జాతిది అని, ఈ ఎన్నికల్లో విజయం సాధించినందుకు సంతోషిస్తున్నానని నా గెలుపు కోసం కృషి చేసిన పెద్దలకు యూత్ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కోరు కమిటీ సభ్యులు పోస్ట్ వెంకన్న, ఎడెల్లి పరశురాములు, బాసిపంగు లక్ష్మయ్య, బాషిపంగు శ్రీరాములు,బాషిపంగు సురేష్, బాషిపంగు కృష్ణ, ఎడెల్లి సైదులు, బోడ రమేష్ నాయక్, బాషిపంగు రవికాంత్,లెజెండ్ పరిశురం,గోల్కొండ వెంకన్న, బాషిపంగు సునీల్, ఎడెల్లి వెంకటేష్, బాషిపంగు రాజు బాషిపంగు విజయ్,బాషిపంగు శ్రీను,ఇమ్మడి బాషిపంగు హరీష్,రాకేష్,శివ, జగదీష్ అంబేద్కర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## పేద ప్రజలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘు వీరారెడ్డి**
**లబ్దిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణి**



**షణ్ముఖ వెలుగు దోర్నకల్ ప్రతినిధి జనవరి 25:** పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపన్న హస్తం అని మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్ దోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ ఆదేశాలతో శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో లబ్ది దారులకు ఆయన సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ఆసుపత్రి ఖర్చులు భారమైన పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్న వారి సంఖ్య ఇతోధికంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు, జిల్లా కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, పద్మశాలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి లక్ష్మినారాయణ, కోమటి ఉపేందర్, సీఎం ఆర్ ఎఫ్ లబ్దిదారులు ఉన్నారు.

## ఆస్ట్రేలియన్ కేథలిక్ యూనివర్సిటీ స్టాఫ్ నర్సు కమలా పూర్ పిహెచ్ సి సందర్శనా



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండల ప్రతినిధి జనవరి 25:** కమలా పూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంఎస్ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆస్ట్రేలియా క్యాథలిక్ యూనివర్సిటీ నర్సింగ్ విద్యార్థులు కమలా పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు ఆరోగ్య కేంద్రంలోని వైద్య సర్వీసులను, డాక్టర్లు సూపర్వైజర్ లు ఎఎన్ఎం ఆశా వర్కర్స్ లను అందుబాటులో ఉండే సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్ అరుణ్ డాక్టర్ రోహిత్, డాక్టర్ మాధవి లోడీ సొసైటీ వీరబాబు రామకృష్ణ ,హెల్త్ సూపర్వైజర్ లు ఎఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు

## ఆలేరు ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నిక




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పుట్టల విద్యాసాగర్ కాసుల నరేష్ లు ఎన్నికయ్యారు. స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 36వ మండల మహాసభలో ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ హాజరైయ్యారు . ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా మద్దెల సాయి గణేష్ జూపల్లి సంగీత్ సహాయ కార్యదర్శులుగా వడ్డేమాను బాలరాజు కంతి విక్రమ్ కమిటీ సభ్యులు మొగిలిపాక నిరంజన్ చింతకింది మల్లికార్జున్ బి చాణక్య దూడల అరవింద్ కందుల నాగరాజు కాముని ప్రణయ్ సాయిని కళ్యాణ్ ఇద్దరు కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ సెక్రటరీ ఏంఏ ఇక్బాల్ ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు దూపటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభ ప్రతినిధిగా ఎంఏ ఇక్బాల్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 25:** సంగారెడ్డిలో ఈనెల 25 నుండి 28 వరకు నిర్వహిస్తున్న సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభకు సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు ప్రతినిధిగా ఎన్నుకోవడం గొప్ప అనుభూతిని కలిగించిందని సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కార్మికులు కర్షకులు పేదల సమస్యలపై ఈ మహాసభల్లో చర్చలు చేసి భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని పేర్కొన్నారు.

## సన్నవడ్లకు బోనస్ రూపాయలు విడుదల చేయాలి

**జన సేన పార్టీ వనపర్తి కో ఆర్డినేటర్ ముకుంద నాయుడు**




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 25:** రైతులు ఖరీఫ్ వడ్లు ప్రభుత్వానికి అమ్మి వారాలు గడుస్తున్నా ప్రభుత్వం హామీ ఇచ్చిన క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అమౌంట్ ఇంకా చాలా మంది రైతులకు అందలేదని ఆ విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని జన సేన పార్టీ వనపర్తి కో ఆర్డినేటర్ ముకుంద నాయుడు పేర్కొన్నారు. మొదట్లో కొద్ది మందికి కాస్త త్వరగానే బోనస్ అమౌంట్ విడుదల చేసినా తర్వాత కొనుగోలు జరిపిన వడ్లకు బోనస్ విడుదల కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, తమకు బోనస్ రూపాయలు ఇస్తారో లేదో అనే సందేహం రైతుల్లో నెలకొందని కావున వెంటనే ప్రభుత్వం సన్న వడ్లకు ఇస్తామన్న బోనస్ అమౌంట్ మొత్తం రైతులకు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వ్యాస రచన పోటీలో పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ల ప్రతిభ



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండలం ప్రతినిధి జనవరి 25:** శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో కలెక్టరేట్ ఆవరణంలో జరిగిన ప్రజాస్వామ్యంలో ఓటర్ల భాగస్వామ్యం అనే అంశం మీద వ్యాస రచన పోటీలో భాగంగా పెబ్బేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ప్రథమ ద్వితీయ బహుమతులను గెలుపొందారు. అదనపు కలెక్టర్ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వెంకట ప్రసాద్..రాజనీతి శాస్త్రం అధ్యాపకులు రమేష్ కృష్ణయ్య ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకట ప్రసాద్,విద్యార్థినిలు కీర్తి శ్రీ, తేజస్విని లను అభినందించారు

## అంగన్ వాడి విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు పంపిణీ



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 25:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంగన్ వాడి నాలుగవ సెంటర్ లో విద్యార్థులకు కొత్తగా స్కూల్ యూనిఫామ్ లను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శాంతా బాయి, కవిత,ఆయా అంజనమ్మ ,కాంగ్రెస్ కార్యకర్తలు ఆశన్న, రాఘవేంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి పునాది రాయి లాంటిది ఓటు హక్కు

-మండల తహసీల్దార్ మురళీకృష్ణ






**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 25:** శ్రీరంగాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మార్వో మురళీకృష్ణ సమక్షంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తహసీల్దార్ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు పునాది రాయి వంటిదని,ప్రతి ఒక్కరు నిజాయితీగా ఓటు వేసి నిష్పక్షపాత ప్రజాస్వామ్యాన్ని నిర్మించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,పాఠశాల ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జువ్వాడి నరసింగరావు







**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 25:** మండలంలోని గొర్రె పల్లి వేంపల్లి, రేగుంట, సాతారం, గుండం పల్లి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఏస్ డీఎఫ్ నిధుల నుండి మంజూరైన 48,50,000 రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నరసింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జలపతిరెడ్డి, ఎఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, మాజీ ఎంపిపి నల్ల రాజన్న, పుంద్ర శ్రీనివాస్, నల్ల బాపు రెడ్డి, కోటగిరి ఆనంద్ గౌడ్, మరిపెల్లి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాతకాల కిరణ్, ఎడ్ల సురేష్, గొండ రాజేందర్, రాఘవులు, నూతి పెల్లి రాజాం తదితరులు పాల్గొన్నారు.

## వడ్లూరి వేదార్థ కు వరల్డ్ బుక్, మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 25:** యువకులు ప్రేమ, చెడు వ్యసనాల బారిన పడి వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారన్న నేపథ్యంలో అతి పిన్న వయసులోనే లస్ట్రస్ లవ్ అనే పుస్తకాన్ని ఇంగ్లీషులో రాసి వరల్డ్ బుక్, మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు పొంది హుజురాబాద్ పట్టణానికి వన్నె తెచ్చాడు. వివరాల్లోకి వెళితే హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన వడ్లూరి సుదర్శన్ కుమారుడు వడ్లూరి వేధార్థ ఎస్సార్ కాలేజీ లో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. 18 ఏళ్లకే ఈ మధ్య కాలంలో చాలా మంది విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలై, ప్రేమలు విఫలమై ఆత్మ హత్యలు చేసుకొంటున్నారని, ఇలాంటి యువతకు మనో ధైర్యం ఇచ్చి వారిని మంచి మార్గంలో వెళ్ళే విధంగా వేదార్థ ఇంగ్లీష్ భాష లో కవితల రూపకంలో పుస్తకం రాశారు. ఇంత చిన్న వయసులో తెలంగాణతో పాటు భారత దేశంలోనే అతి చిన్న వయసు లో మంచి పుస్తకం రాసినందుకు గాను ఇటీవల వరల్డ్ బుక్ రికార్డు వారు అతన్ని పిలిపించి ఈనెల 19 న రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ నందు అవార్డు ప్రదానం చేశారు. అలాగే రవీంద్రభారతిలో కూడా సత్కరించారు. పట్టణానికి చెందిన వేధార్థ ఇలాంటి అవార్డు పొందటం పట్ల అతని పెదనాన్న మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ తో పాటు పలువురు టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల తోపాటు హుజురాబాద్ పట్టణంలోని పలువురు అభినందించారు

# బిఆర్ఎస్ నాయకులవి దొంగ మాటలు

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు

ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్




**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి జనవరి 25 :**బి ఆర్ ఎస్ నాయకులవి దొంగ మాటలు అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు .సిఎల్పి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తో జన రంజకమైన పాలనతో ముందుకు పోతున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు తోక తెగిన నక్కల వలే అవాకులు చవాకులు పేలుతున్నారని పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు లు ఇవ్వకుండా కాలం గడిపి నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని పదేళ్లలో చేసిన పనులకు 80 వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించకపోగా 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి నేడు వినోదం చూస్తున్నారని అధికారం కోల్పోయిన కెసిఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమై ప్రతిపక్ష నేత గా ఒక్క రోజు కూడా అసెంబ్లీ కి హాజరు కాకుండా తమ చేతగాని తనాన్ని బయట పెట్టుకున్నారని అన్నారు . ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కై తీసుకునే ప్రతీ నిర్ణయానికి అడ్డంకులు సృష్టించి నానా రాద్ధాంతం చేసి ప్రజలను అయోమయానికి గురి చేయాలని చూస్తున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా స్థానాలకు పడిపోయి మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ ఉనికి నిలబెట్టుకోవాలని కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బి ఆర్ఎస్ ను తరిమి కొట్టడం ఖాయమని అన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయలేని అభివృద్ధి ఏడాది కాలంలో రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేసి చూపెట్టింది అన్నారు. రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం తో పాటు నాలుగు నిత్యావసర సరుకులు కూడా పౌర సరఫరా ల శాఖ ద్వారా ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నేతలు నోళ్లు మూసుకుంటే నే మంచిది లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన - వొడుతల ప్రణవ్







**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 25 :**హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామానికి చెందిన గూళ్ల రాజు తండ్రి రవీందర్ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి అదే గ్రామానికి చెందిన నీరేటి కనకయ్య కూతురు హేమలత ఇటీవల మృతి చెందగా వారి ఇరువురి కుటుంబాలను ఒడితెల ప్రణవ్ బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ సర్పంచు కేశ బోయిన ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరి చీటి సకలమ్మ మృతి







పదిర గ్రామంలో విషాదం

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండలం ప్రతినిధి జనవరి 25** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరి ఎల్లారెడ్డి పేట మండలం పదిర గ్రామానికి చెందిన చీటీ సకలమ్మ (82) అనారోగ్యంతో హైద్రాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు . మృతురాలు చీటీ సకలమ్మకు చీటీ నరసింహారావు, చీటీ ఉమేష్ రావు, చీటీ రవీందర్ రావు ముగ్గురు కుమారులున్నారు. ఆమె మరణ సమాచారం తో స్వగ్రామం పదిర లో విషాదం నెలకొంది.ఆమె అంత్యక్రియలు హైదరాబాదులోని స్వగృహంలో నిర్వహిస్తుండగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి, మాజీ సెస్ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు అందే సుభాష్ తరలి వెళ్లారు. సకలమ్మ మృతితో కుమారులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఆమె మృత దేహం పై కేసీఆర్,కేటీఆర్ హరీష్ రావు లతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు

## పొలాలకు దారి పరిష్కరించని అధికారులు





పండించే పంట ధాన్యాన్ని మార్కెట్ కు తరలించలేక ఇబ్బందులు

ఆందోళన చెందుతున్న రైతులు

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 25:** రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బాట ఒకటి ప్రభుత్వాలు మారినా రైతుల బతుకులు కష్టాలు తప్పడం లేదని,తమ పొలాలకు వెళ్లేందుకు సరైన బాటలు లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తాతలు ముత్తాతల కాలం నుంచి ఉన్న రైతు పొలాలకు నడిచే బాట లను కొందరు కనుమరుగు చేస్తున్నారు. బాట పరిష్కరించని జిల్లా మండల సర్వే అధికారులు సరైన హద్దులు ఏర్పరచ లేకపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. తరతరాలుగా తమ కుటుంబాలు నడిచిన దారి ఒక్కసారిగా కనుమరుగు అవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పొలాలకు ఎరువులు,విత్తనాలు,పురుగు మందులను తీసుకెళ్లడానికి... ధాన్యం,కూరగాయలను మార్కెట్ కు తరలించడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గట్ల వెంట, డొంకల వెంట పొలాలకు వెళు న్నారు.దీంతో పొలాల్లో పండిన పంటలను తరలించడం కష్టంగా మారింది. ఎరువులు ,ధాన్యం, కూరగాయలను మార్కెట్ కు మోసుకొచ్చే క్రమంలో కొందరు రైతులు గాయపడుతున్నారు. దారి లేకపోతే తమ పంట భూములన్నీ బీడు భూములుగా మారుతాయని అంటున్నారు. ప్రజా ప్రతినిధులు,నాయకులు,అధికారులు చొరవ చూపి తమ వ్యవసాయ భూముల్లోకి తాము వెళ్లేందుకు దారి చూపాలని రైతులు వేడుకుంటున్నారు.

## బోడుప్పల్ లో జవహర్ నవోదయ

# పాఠశాలను స్థాపించాలి - దేవరకొండ వీరా చారి

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 25:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 7 జవహర్ నవోదయ పాఠశాలలను మంజూరు చేయడం జరిగిందని అందులో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒక పాఠశాల నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసినందుకు ప్రధానమంత్రి తో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన న్యాయవాది దేవరకొండ వెంకటాచారి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొరకు, రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎలాంటి భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో సఖ్యత కొనసాగిస్తూ ఈ విద్యాలయాలను సాధించారని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఈ సందర్భంగా వెంకటా చారి మీడియాతో మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు కేటాయించిన జవహర్ నవోదయ పాఠశాల బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేయవలసిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ల యొక్క అధికారిక కార్యాలయాలు మరియు వారి యొక్క అధికారిక ఈ-మెయిల్ లకు లేఖలు రాయడంతో పాటు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవును వ్యక్తిగతంగా కలిసి వినతిపత్రం అందించినట్లు గా వెల్లడించారు. మెరుగైన రవాణా సౌకర్యంతో పాటు అన్ని రకాల వసతులు కలిగి హైదరాబాద్ మహానగరానికి అత్యంత చేరువలో ఉండడమే గాకుండా ఢిల్లీ స్థాయిలో అవార్డులు పొందినటువంటి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాఠశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి పేద విద్యార్థులకు కూడా ఉపయోగకరంగా ఉంటుందని విశాల వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు విద్యార్థులకు అవకాశం కలుగుతుందని వినతి పత్రంలో పేర్కొన్నట్లుగా తెలిపారు. పాఠశాల ఏర్పాటుకు తగిన స్థలం కేటాయించేందుకు అధికారులను ఆదేశించవలసిందిగా లేఖ ద్వారా నాయకులను కోరగా, సానుకూలంగా స్పందించిన తోటకూర వజ్రేష్ యాదవ్ సంబంధిత అధికారులతో చర్చలు జరిపినట్లు గా తెలియజేశారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర మంత్రులు మల్కాజిగిరి ఎంపీ కూడా స్పందించి పాఠశాల ఏర్పాటుకై అన్ని రకాల చర్యలు చేపడతారు అనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో



పాఠశాల ఏర్పాటుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి పని చేయవలసిన సమయం ఆసన్నమైందని, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తమ పార్టీ ముఖ్య నాయకులను కలిసి వినతి పత్రాలు సమర్పించి పాఠశాల ఏర్పాటుకై విద్యార్థుల భవిష్యత్తుకై కృషి చేయాలని అన్ని రాజకీయపార్టీల నాయకులను దేవరకొండ వెంకటా చారి కోరారు.

## కార్పొరేటర్ సుభాష్ నాయక్

# సొంత నిధులతో కాలనీ కమాన్ ల నిర్మాణం





**- తన సొంత నిధులు సుమారు 6.5 లక్షలతో ముఖ ద్వారాల ఏర్పాటు**

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రేష్ యాదవ్,మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్**

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి జనవరి 25:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ తన సొంత నిధులు సుమారు 6.5లక్షలతో పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 01,సౌత్ పంచవటి కాలనీ, కాకతీయ నగర్ కాలనీల ముఖ ద్వారాలను నిర్మించి నేడు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీ పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ , కార్పొరేటర్ లు యుగంధర్ రెడ్డి, అనంత రెడ్డి, మంజుల రవీందర్,పాశం శశి రేఖ బుచ్చి యాదవ్, పప్పుల రాజేశ్వరి అంజి రెడ్డి, యాచారం మహేశ్వరి మహేష్,బచ్చ రాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీలత, మణి రాం నాయక్, పుట్టు మంచి సునీల్, జయేందర్, నరసింహారెడ్డి, కాటపాక కుమార్ తదితరులు పాల్గొని ముఖ ద్వారాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ 2వ డివిజన్ ప్రజల ఆదరాభిమానాలతో కార్పొరేటర్ గా గెలిచి విజయవంతంగా వారికి 5 సంవత్సరాలు సేవ చేసే అవకాశం కల్పించారని,దానికి కృతజ్ఞతగా చిర స్థాయిగా గుర్తుండే విధంగా తన సొంత నిధులతో పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 01, సౌత్ పంచవటి కాలనీ,కాకతీయ నగర్ కాలనీల ముఖ ద్వారాలను నిర్మించడం చాలా సంతోషంగా ఉందని,ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా డివిజన్ ప్రజలకు అండదండగా ఉంటానని కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులకు,కాంగ్రెస్ శ్రేణులకు డివిజన్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్ కాలనీ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి జాంగిర్, ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల బాలరాజు సీనియర్ నాయకులు శంకరా చారి, సౌత్ పంచవటి కాలనీ అధ్యక్షులు నరసింహారావు, కార్యదర్శి సుబ్బారావు , బండారి మల్లేష్,ప్రధాన కార్యదర్శి నటరాజ్,అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి,శ్రీ పంచవటి విఘ్నేశ్వర ఆలయ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సీనియర్ సిటిజన్ ఉమా మహేశ్వర రావు, రమణ మూర్తి ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రామిరెడ్డి విగ్రహా ఆవిష్కరణ



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి జనవరి 25:** శ్రీ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహాన్ని మెట్ పల్లి మార్కెట్ కమిటీ ముందు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం సభ్యులతో కలిసి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి , జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు కొప్పెర వెంకటరెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి, మారు సాయి రెడ్డి, కొమ్ముల రాజు పాల్ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి విద్యాభివృద్ధికి చేసిన సేవలను మరియు సామాజిక కార్యక్రమాలు అదే విధంగా ఆ రోజుల్లో తన సొంత డబ్బులతో హాస్టల్లో పెట్టి ఎంతో మందికి విద్యాభ్యాసం చేయించాడు, దానికి గుర్తుగా నే రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డిలు యొక్క సేవలను గుర్తించి వారి యొక్క విగ్రహాలను ప్రతిష్టించిన జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి రెడ్డి సంఘం నాయకులను సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి లోని డాక్టర్లు, న్యాయవాదులు పారిశ్రామికవేత్తలు మరియు పాఠశాల యజమానులు జిల్లాలోని వివిధ పార్టీల్లో గల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు

## కోరుట్ల ప్రీమియర్ లీగ్ లో

# దుమ్ము రేపుతున్న దోసిలి ఫౌండేషన్ జట్టు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 25:** కోరుట్ల లో జరుగుతున్న కోరుట్ల ప్రీమియర్ లీగ్ లో దోసిలి ఫౌండేషన్ జట్టు ఆటగాళ్లు దుమ్ము రేపే ఆటతో చెలరేగుతున్నారు టోర్నమెంట్ లో వరుసగా రెండవ విజయంతో గ్రూప్ లో టేబుల్ టాపర్ గా నిలిచింది. ఈ మ్యాచ్ లో ఆల్ రౌండ్ ప్రతిభ తో జట్టు సమిష్టి విజయం సాధించారు. మాన్ అఫ్ ది మ్యాచ్ గా శ్రీహరి జట్టు బౌలర్ లు మహివాస్, శ్రీహరి, తిరుపతి , వంశీ, శివ కుమార్ లు సమిష్టిగా రాణించి ఛషింగ్ టీం ను నిలువరించారు. డి ఎఫ్ టీం తన తదుపరి మ్యాచ్ సోమవారం రోజున ఆడనుంది. జట్టు లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లు శ్రీహరి, మహీవస్, తిరుపతి, ప్రవీణ్ లకు జట్టు స్పాన్సర్ లు టీ పీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగొని రాజా గౌడ్ మేడిపల్లి కాంగ్రెస్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, వెంకట్రావ్ పేట్ మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, మన్నెగూడెం మాజీ సర్పంచ్




తేలు నరేష్ , మేడిపల్లి మాజీ ఉప సర్పంచ్ దామెర మమత-రాజయ్య, మేడిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్, సీనియర్ నాయకులు గోపు రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బద్దం వినయ్ రెడ్డి లు నగదు బహుమతులు అందచేశారు. జట్టు ఇదే ఉత్సాహం తో ఆడుతూ టోర్నమెంట్ గెలవాలని వారు శుభాకాంక్షలు తెలియచేసారు. మేడిపల్లి కి ప్రాతినిధ్యం వహిస్తున్న డి ఎఫ్ లయన్స్ జట్టుకు సింగిరెడ్డి దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేష్ రెడ్డి, మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగొని రాజా గౌడ్ వల్లంపల్లి ఫ్యాక్స్ సీఈఓ తొర్తి గోపి స్పాన్సర్ లు గా వ్యవహరిస్తున్నారు.

## రాచర్ల బొప్పాపూర్ అరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర హెల్త్ మిషన్ బృందం





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 25:** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాన్ని నేషనల్ హెల్త్ మిషన్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ జనాభా పరిశోధన కేంద్ర బృందం సభ్యులు సందర్శించారు. ఆసుపత్రిలో నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా అమలు అవుతున్న కార్యక్రమాలపై బృందం సభ్యులు ఆరా తీశారు. అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో కేంద్ర హెల్త్ మిషన్ పాపులేషన్ రిసెర్చ్ సెంటర్ డాక్టర్లు ఫ్రాన్సిస్ జేవియర్, డాక్టర్ థాంగ్, పిహెచ్ సి వైద్యాధికారి సారియా అంజుమ్ ,డిపిఓ రాజేందర్, డిడిఎం కార్తీక్, పిహెచ్ ఎన్ రజని, హెల్త్ సూపర్ వైజర్ లు పద్మ, పద్మజ, ఇందిర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహావిష్కరణ లో పాల్గొన్న కల్వకుంట్ల సుజిత్ రావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి జనవరి 25:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ ముందు ఏర్పాటు చేసిన శ్రీ రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికీ ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాల వేసిన టీ పీసీసీ డెలిగేట్ సుజిత్ రావు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, టీ పీసీసీ రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,చెరుకు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి, ఎన్నెడ్ల రాములు,వెంకట గిరి,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కో ఆర్డినేటర్ కూన రాకేష్, ఎన్ ఎస్ యూ ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్,పట్టణ ఎన్ ఎస్ యూ ఐ వైస్ ప్రెసిడెంట్ సమీర్ సర్కార్, కనుక దినేష్,రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు గుగ్గిల గంగారాం కుటుంబాన్ని పరామర్శించిన సింగిరెడ్డి నరేష్ రెడ్డి




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 25:** రాజలింగం పేట గ్రామానికి చెందిన గుగ్గిళ్ల గంగారం(52) తాండ్రియాల ఎక్స్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టీ పీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి మృతుడి కుమారుడిని, కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు తెలు నరేష్, నీరేటి మల్లేశం , చెక్క పెల్లి సంజీవ్,హరిష్ ఏనుగంటి, గుగ్గిళ్ల గంగారాం తదితరులు ఉన్నారు.

## పెయింటింగ్ పోటీల్లో రాణించిన గోవిందారం పాఠశాల విద్యార్థులు



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 25:** భీమారం మండలంలోని గోవిందారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీల్లో రాణించినట్లు ప్రధానోపాధ్యాయులు పొద్దుటూరి రాజేశం శనివారం తెలిపారు. ముంబాయి రంగోత్సవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత నవంబర్ లో విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించగా ఇటీవల వెలువడిన ఫలితాల్లో పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు రాణించినట్లు పేర్కొన్నారు. నలుగురు విద్యార్థులు బంగారు పథకాలను, ఆరుగురు విద్యార్థులు వెండి పథకాలను, ఇద్దరు విద్యార్థులు కాంస్య పథకాలను సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను ఏఏపిసి చైర్మన్ బాసోజి కవిత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు అభినందించారు.




## నాగ చైతన్య 'తండేల్' ట్రైలర్ వచ్చేది అప్పుడే.!

టాలీవుడ్ నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తాజాగా తండేల్ ట్రైలర్ అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 28న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా విషయానికి వస్తే.. బతుకుదెరువు కోసం గుజరాత్‌లోని వీరవల్‌కు వెళ్లిన నాగ చైతన్య సముద్రవేట చేస్తూ పాకిస్థాన్ కోస్టుగార్డులకు చిక్కుతాడు. అయితే పాకిస్థాన్ జైలు నుంచి అతడు ఎలా బయటపడ్డాడు అనే స్టోరీతో ఈ సినిమా రానుంది. ఇక ఇందులోనే కొంచెం ప్రేమ కథ, దేశభక్తి అంశాలు జోడించి కమర్షియల్ గా తెరకెక్కిస్తున్నారు మేకర్స్.



## 12 ఏండ్లకి థియేటర్లో.. విశాల్ 'మదగజరాజ' ట్రైలర్ రిలీజ్

తమిళ కథానాయకుడు విశాల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మదగజరాజ'. ఖుష్బూ భర్త, దర్శకుడు సుందర్ సీ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. 2012లో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం 12 ఏండ్ల తర్వాత రీసెంట్‌గా తమిళంలో విడుదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళంలో హౌజ్‌ఫుల్ కలెక్షన్స్‌తో దూసుకుపోతుంది ఈ చిత్రం. ఈ నేపథ్యంలోనే తెలుగులో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 31న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. విశాల్‌తో పాటు సంతానం పండించిన కామెడీతో ఉన్న ఈ ట్రైలర్‌ను ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.



## సింహాన్ని లాక్ చేసిన రాజమౌళి.. ఎస్ఎస్ఎంబి29 ప్రాజెక్ట్ షూరు!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబి29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతొ తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకోచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.



## విజయ్ సేతుపతితో ఆ యంగ్ హీరో సినిమా

విజయ్ సేతుపతికి పాన్ ఇండియా లెవల్లో ఓ రేంజ్ క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఒకప్పుడు దుబాయ్ లో అకౌంటెంట్.. కానీ ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరో. విభిన్నమైన కంటెంట్ కథలను ఎంచుకుంటూ తమకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు విజయ్. హీరోగానే కాకుండా విలన్ పాత్రలలోనూ అదరగొట్టేసాడు. ఇటీవల మహారాజా సినిమాతో మరో బారీ విజయాన్ని అందుకున్నాడు. అయితే ఇప్పుడు మరో కొత్త సినిమా చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. ఇదిలా ఉంటే.. కోలీవుడ్ యంగ్ హీరో విజయ్ సేతుపతితో సినిమా చేయాలని ఉందంటూ తన మనసులోని మాటను బయటపెట్టాడు. ప్రస్తుతం ఈ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆ హీరో మరెవరో కాదు.. ట్రూ లవర్ మూవీతో తెలుగులోనూ పాపులర్ అయిన కోలీవుడ్ యంగ్ హీరో మణికందన్. మణికందన్ నటించిన 'కుడుంబస్థాన్' చిత్రం ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతుంది. రాజేశ్వర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో నటి సాన్వి మేఘనతో పాటు మణికందన్, గురు సోమసుందరం, ఆర్ సుందర్రాజన్ ప్రధాన పాత్రలు పోషించారు. మిడిల్ క్లాస్ కుర్రాడి జీవితాన్ని కామెడీగా చూపించారని సినిమా చూసిన అభిమానులు అంటున్నారు. సినీ పరిశ్రమలో రేడియో జాకీగా ఎంట్రీ ఇచ్చిన మణికందన్, చిన్న చిన్న పాత్రల్లో నటిస్తూనే స్క్రీన్‌ప్లే, కథలు, డైలాగ్‌లు రాయడంపై కూడా దృష్టి పెట్టాడు. విజయ్ సేతుపతి నటించిన ప్రధాన్ ఉమ్ పరి ప్రఘుమ్ , 8 బుల్లెట్లతో తమిళ అభిమానుల దృష్టిని కొంతవరకు ఆకర్షించిన నటుడు మణికందన్. ఆ తర్వాత విజయ్ సేతుపతి, మాధవన్ నటించిన విక్రమ్ వేద సినిమాలో చిన్న పాత్ర పోషించాడు. ఈ సినిమాలో నటించడమే కాకుండా సినిమాకు డైలాగ్స్ రాసి అభిమానులను ఆశ్చర్యపరిచాడు మణికందన్. ఆ తర్వాత బా.రంజిత్ దర్శకత్వం వహించిన కాలాలో రజనీ కొడుకుగా నటించి కోలీవుడ్ సినీ అభిమానుల గుండెల్లో మణికందన్ స్థానం సంపాదించుకున్నాడు. ఆ సినిమా తర్వాత చిల్లుక్కరుపట్టి, ఏలే వంటి సినిమాల్లో నటించి ఫేమస్ అయ్యాడు. మణికందన్ నటించిన 'లవర్' చిత్రం గతేడాది ఫిబ్రవరిలో విడుదలైంది. ఈ సినిమా విడుదలై యూత్‌లో మంచి రెస్పాన్స్‌ని అందుకుంది. ప్రస్తుతం జరుగుతున్న ప్రేమ నేపథ్యంలో ఈ సినిమా రూపొందింది. ఇదిలా ఉంటే.. మణికందన్ ఓ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఫిల్మ్ సర్కిల్స్ లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. మణికందన్ తన సినిమా కథను హీరో విజయ్ సేతుపతికి వివరించినట్లు టాక్.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com